# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం ఎర్రజెండా పోటి




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల సిపిఎం పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాణిక్ మాట్లాడుతూ స్థానిక సమస్యల ఎన్నికలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుంది  నిరంతరము పోరాటాలలో ముందు బాగాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రజల పక్షాన నిలబడుతుంది సిపిఎం పార్టీ ప్రజల వైపున నిరంతరము సమరశీల పోరాటాలను నిర్వహిస్తుంది కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కై   నిరంతరం పోరాటాలు చేసి కొన్న విజయాలు సాధించి  ప్రజలలో ఎక్కడ కష్టం వచ్చినా అక్కడ మేమున్నామంటూ ఎర్ర జెండా ముందు బాగా నిలబడి ధైర్యం ఇస్తుంది. ఎర్రజెండా స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు భారీ ఎత్తున ఎర్ర జెండాను ఆదరించి సహకరించాలని అన్నారు




బుధవారం 1 అక్టోబర్ 2025    పేజీలు : 10

# అంగరంగ వైభవంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు



పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ బతుకమ్మ ఉత్సవాలను శ్రీ భక్త మార్కండేశ్వర మందిర ప్రాంగణంలో రాత్రి బతుకమ్మ ఉత్సవ కార్యక్రమంలో బతుకమ్మ  లను కుల బంధువులు అందరూ అందంగా ,సర్వాంగ సుందరాముగా బతుకమ్మలను పేర్చుకొని వచ్చి మార్కండేశ్వర ప్రాంగణంలో బతుకమ్మ ఆటపాటలతో గనంగా నిర్వ హించినారు. అంతకు ముందుఆట అంతకు ముందుగా పద్మశాలి భవనం ప్రాంగణంలో కొత్తగా నిర్మించి నటువంటి లిఫ్ట్ ను పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్  ప్రారం భోత్సవం చేశారు.

# నిబంధనలకు అనుగుణంగా వ్యవహారించాలి




రెండవ  స్థానిక సంస్థల ఎన్నికల  2025, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్  పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో  సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా  జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్  ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో  నిన్నటి నుండి  కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు .  రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే  అధికారులతో సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా ఆర్డర్ నిబంధనలు 100 పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో  రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# అంగరంగ వైభవంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

**జహీరాబాద్, సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్)**పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ బతుకమ్మ ఉత్సవాలను శ్రీ భక్త మార్కండేశ్వర మందిర ప్రాంగణంలో రాత్రి బతుకమ్మ ఉత్సవ కార్యక్రమంలో బతుకమ్మ లను కుల బంధువులు అందరూ అందంగా ,సర్వాంగ సుందరాముగా బతుకమ్మలను పేర్చుకొని వచ్చి మార్కండేశ్వర ప్రాంగణంలో బతుకమ్మ ఆటపాటలతో గనంగా నిర్వ హించినారు. అంతకు ముందుఆట అంతకు ముందుగా పద్మశాలి భవనం ప్రాంగణంలో కొత్తగా నిర్మించి నటువంటి లిఫ్ట్ ను పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ ప్రారం భోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పదవ సారి బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడంచాలా సంతోషంగా ఉన్నది. బతుకమ్మ ఉత్సవాలలో అందంగా పేర్చొని వచ్చే బతుకమ్మలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు మరియు తీసుకు వచ్చిన ప్రతి బతుకమ్మకు కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ కుల బాంధవుల సహకారంతో ఐక్యతతో పండుగలు ఘనంగా జరుపుకో వాలని అన్నారు. అలాగే బతుకమ్మ పండుగ ను వయసుతో నిమిత్తము లేకుండా చిన్న వయసు వారి నుండి వృద్ధాప్యుల వరకు బతుకమ్మలను వివిధ పూలతో రంగుల పూలతో గునుగు, బంతి, తంగేడి పూలతో అలంకరించు కొని అందులో పసుపుతో గౌరమ్మను తయారు చేయడం అభినంద నీయం. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగను కీర్తి ప్రతిష్టలను పెంచాయి బతుకమ్మలను ఉత్సవాలను గ్రామ స్థాయి నుండి మరియు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి కాకుండా దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అత్యంత ప్రాధాన్యతగా జరుపు కుంటున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక బతుకమ్మ పండుగ అని ఆయన అన్నారు. పండాల జ్యోతి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసంగిస్తూ బతుకమ్మ సంబరాల గురించి వివరిస్తూ పద్మశాలి సోదరులందరికీ నిర్వా హకులకు అందరికీ తమ కృతజ్ఞతలు తెలిపారు మరియు భవిష్యత్తులో పద్మశాలీలు ప్రతిభా శాలిలు మీరు ఏ రంగం లోనైనా రాణించగలరు. పద్మశాలీలు రాబోయే రోజుల్లో ఐక్యంగా ఉంటూ రాజకీయంగా ఎదగాలని అదేవిధంగా జాగో తెలంగాణ వ్యవస్థాపకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాములు నేతమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు దాదాపు పది అసెంబ్లీ స్థానాలను గెలవగలమని తెలిపినారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒకరిద్దరితో సరిపెట్టు కోవాల్సి పరిస్థితి వచ్చిందని తెలిపారు. విస్తృతంగా ప్రజలకు ప్రజల వద్దకు వెళ్లి ఇతర కుల సంఘాలతో జతకట్టి చైతన్యపరిచి రాబోయే శాసనసభ ఎన్నికలలో 10 శాసన



సభ స్థానాలను దైవసం చేసుకో వాలని కోరారు పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇది ఉద్యమాల యుగమని పోరాడితే పోయేదేమీ లేదని బానిస సంకెళ్లుతప్ప అని ముందు కెళ్తున్నాము. కాబట్టి మీ అందరి సహకారం అవసరమని తెలిపారు. పద్మశాలీల ఎదుగు దలతో సమాజానికి సేవ చేయడమే ఉత్తమ మని తెలిపారు మునుముందు కూడా పద్మశాలి కుల బాంధవులు అందరు సహక రిస్తే తప్ప కుండా మరిన్ని సేవలు అందిస్తా మని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు మేము ఏ కార్యక్రమమూ తీసుకున్న మీ అందరి సంక్షేమం కోసమే అని తెలుసుకోవడం ఈ కార్యక్రమంలో కిజార్ యాపై స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులురాములు నేత ప్రధాన కార్యదర్శి జ్యోతిపాండాల ఈ కార్యక్రమంలో వీక్షకులకు బహుమతులు ప్రధానము చేశారు. ఇట్టి కార్యక్రమము విజయవంతం అవుటకు సహాయ సహకారాలు అందించిన పగిడిమర్రి రాములు, జ్యోతి పండాల, బూసశ్రీనివాస రాజు, బూస నటరాజ్, అప్పం సురేందర్ ఉమామహేశ్వర ఎంటర్ప్రైజెస్ గడ్డం గోపాల్ సరిత ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం నాయకులు కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, కను కుంట్ల నరసింహులు, ఒగ్గు విట్టల్, కొండ శివరాజ్ దోమల పండరి, సగ్గ%శీ% విట్టల్ ,గుజ్జరి రాందాస్, గద్దె వెంకటేశం ,మరెల్లి వెంకటయ్య, సగ్గ%శీ% శ్రీనివాస్ ,గూడ జగన్ ,గుండ్ల మల్లయ్య ,పెగడ శ్రీనివాస్, కర్దాస్ పవన్ కుమార్ ,మాడిశెట్టి జగదీష్ ,ఇంజమూరి మల్లేశం ,పగిడిమర్రి రాములు, జట్ల శివకుమార్, గడ్డం పాండు ,మేనేజర్ నీలి రాజేష్, దైవంశెట్టి సామల పండరి , జిల్లాపద్మశాలి సంఘంమహిళా నాయకురాలు గడ్డం ప్రభావతి, కొండా వసంత, పండాల సుప్రియ ,సగం కళావతి, గడ్డం సరిత గంజి మంజుల, గాజుల సరిత ,నీలి సంధ్య, కర్దాస్ గీత, మరెల్లి మంజుల కుల బాంధవులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ప్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు.

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

**స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్**

**బాదితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్ధిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్ధిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమీషనర్ మరియు డైరెక్టర్(అఆఓం)సర్కులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సలు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి వద్ద ఉన్న నాలుగు హోర్డింగ్స్ లో ఒకదాన్ని హైడ్రా అధికారులు తొలగించారు.

## జహీరాబాద్ నుండి భవనమ్మ పల్లి తుల్జా భవాని మాత మందిరనికి పాదయాత్ర

శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )**మొగుడంపల్లి మండల్లోని భవనమ్మ పల్లి గ్రామంలో మాత తుల్జా భవాని నవ రాత్రులను పురస్కరించుకుని రోజు జహీరాబాద్ పట్టణం భవాని మాతామందిరం నుండి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ పాద యాత్ర కమిటీ ఆధ్వర్యంలో భవనమా పల్లి లోగల శ్రీ తుల్జా భవాని మాత మందిరం వరకు పాదయాత్రగా వెళ్లడం జరిగింది. మార్గ మధ్యలో సత్వర్ ,ఖాసింపుర్, గోపంపల్లిలో పాదయాత్రగా వచ్చిన భక్తులకు అరటిపండ్లు అన్నదానంలను ఏర్పాటు చేశారు. దుర్గా భవాని మాత మందిరం సాక్షాత్తు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి చే నిర్మించబడింది. ఇది మన ప్రాంతంలో ఉండడం మన అందరి అదృష్టం. ఈ దేవి నవ రాత్రుల్లో దర్శనానికి తెలంగాణ ప్రాంతంలో వారే కాకుండా కర్ణాటక ప్రాంతం వారు కూడా అనేకమంది భక్తులు వస్తూ ఉంటారు. పాదయాత్రలో కమిటీ సభ్యులు కొండపురం నర్సిములు, డాక్టర్. పెద్దగొల్ల నారాయణ, విశ్వనాథ్ యాదవ్, దుర్గాయ్య, శంకర్ సాగర్, మోహన్, మాదినం,, శివప్రసాద్, మహమ్మద్ ఇమ్రాన్, మారుతి ఆనంద్ ఈశ్వర్, సందీప్, జగన్ శంకర్ యాదవ్, సాయినాథ్ కలాం, పవన్ తుక్కరామ్, నితీష్, హరీష్ పాటిల్, సిద్ధు ముదిరాజ్, అరుణ్, గ్రామస్తులు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మకు ఘన స్వాగతం


**హైదరాబాద్ :** ఆసియా కప్ ఫైనల్లో అద్భుత ప్రతిభ కనబరిచి టీమిండియాకు విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం తెలిపింది.ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈ రోజు శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ క్రీడాశాఖ తరఫున తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గారు, ఎండి సోనీ బాలాదేవి గారు తిలక్ వర్మను సత్కరించారు.పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, తెలంగాణకే కాకుండా దేశానికి కీర్తి తెచ్చిన తిలక్ వర్మను శివసేనారెడ్డి గారు అభినందించారు.

# కొల్చారంలో ఘన గా సద్దుల బతుకమ్మ వేడుకలు



కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30 : తెలంగాణ రాష్ట్రానికి సొంతమైన రంగురంగుల పండుగ బతుకమ్మ పండగ ప్రకృతి పువ్వులను పూజించే పండగ బతుకమ్మ తొమ్మిది రోజులపాటు నిర్వహించుకునే ఈ ఉత్సవాల్లో ప్రధానమైనది సద్దుల బతుకమ్మ మన ఉనికికి మూలం ప్రకృతి, సకల చరాచర సాధనకు జన్మనిచ్చింది ప్రకృతి. ఆ ప్రకృతి సంపూర్ణ ఆరాధనే బతుకమ్మ పండుగ వేడుక. ఈ పండుగ ఒక ఉత్సాహం ఉల్లాసమే కాదు సంఘజీవన తత్వికతకు నిదర్శనం, స్నేహ మాధుర్యాలకు ప్రతీక పుడమి తల్లి గొప్పతనాన్ని తెలిపే పండుగ ప్రకృతిని ఆరాధించేందుకు ఈ పండుగ వేదికగా నిలుస్తుంది. అన్నింటికంటే ప్రత్యేకమైనది ఈ పండుగలో స్త్రీలందరూ కలసి పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడుతూ ఆనందోత్సాహాలతో గడుపుతారు. 9 రోజులపాటు జరుపుకునే ఈ సంబరాలలో మహిళల ఆనందం అంబరాన్ని తాకుతుంది. రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి సంతోషంగా జరుపుకుంటారు. మండల కేంద్రం కొల్చారం గ్రామంలో బతుకమ్మ పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. స్త్రీలు ఎలాంటి అర మరికలు ఆర్థిక కులాంతరాల తేడాల్లేకుండా అందరూ కలసి ఆటపాటలతో సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం కోతుల చెరువు వద్ద బతుకమ్మను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్ ,అశోక్ గౌడ్,శివకుమార్ గౌడ్ ,పాంద్ర వెంకటేశం, శ్రీనివాస్, మ్యాదరి సత్యనారాయణ, కరెంటు రాజా గౌడ్, చింతల గారి ప్రభు, మనోహర్ ,అఖిల్, ఎండుగుల శేఖర్, ఆనంద్, అనిల్, లష్మినారాయణ, యువకులు పెద్దలు అందరూ సంతోషంగా పాలుపంచుకున్నారు.

# అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి.




ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.



**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 30:** మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోకుల్ షెడ్డులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వనదుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.వీరి వెంట ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జగన్, నాయకులు గంగ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సంజీవ రెడ్డి ,సాయి వర్ధన్ గౌడ్, సామెల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

-పూజలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులు దత్తు శ్రీవాణి



**అందోలు, సెప్టెంబర్30, (ప్రజాజ్యోతి):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామ దుర్గామాత ఆలయంలో కొలువైన అమ్మవారు మంగళవారం దుర్గా దేవి అవతారంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మ వారికి దండు దత్తు శ్రీవాణి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో కొలువైన అమ్మవారికి మంగళవారం జరిగిన పూజాకార్యక్రమాలలో కుటుంబ సమేతంగా పాల్గొని అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూజారి ఆనంద్ శర్మ అమ్మవారికి దత్తు శ్రీవాణి దంపతులు అందజేసిన పట్టువస్త్రాలను అలంకరించి దంపతులతో కుంకుమార్చన జరిపించారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు దర్శనమిచ్చిన దుర్గా మాత అవతార విశిష్టతను పూజా వివరించగా భక్తులు శ్రద్ధగా ఆలకించారు. పూజా కార్యక్రమంలో దండు రుక్కమ్మ, చెంద్రయ్య, కిట్టు, ఈశ్వర్ రేఖ తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## తప్పుడు సమాచారం పై సామాజిక మాధ్యమాలలో అడ్మిన్ గా ఉన్నారా? అయితే జాగ్రత్తా! ఈ సమాచారం వారి కోసమే .

సి ఐ. కంగ్టి.



**కల్హే ర్. 30.సెప్టెంబర్ట. ప్రజా జ్యోతి.ఈ.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. కంగ్టి. సిర్గాపూర్. మండలాలకు చెందిన ప్రజల తెలియజేయడమే ఏమనగా ఎన్నికల కోడ్ దృష్ట్యా, సామాజిక మాధ్యమాలలోని అడ్మిన్ లు, గ్రూప్ ల లోని సభ్యులు పాటించాల్సిన బాధ్యతలు.. సర్కిల్ ఇన్స్పెక్టర్ .కంగ్టి. కల్హే ర్.సిర్గాపూర్. మండలాలకు గ్రామాలకు చెందిన వాట్సప్, ఫేస్ బుక్ వంటి గ్రూప్ లో ప్రతి పోస్టు కు బాధ్యత తీసుకోవాలి. గ్రూపుల్లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు తప్ప కుండా అడ్మిన్ కు తెలిసి ఉండాలి. అభ్యంతకర, తప్పుడు వార్త, వదంతిపై స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలి.. ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్ నుండి తొలగించాలి. వివాదస్పదపోస్టింగ్ కు సంబంధించి ఆడ్మిన్ ఏం చర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు.. అడ్మినే వివాదస్పద పోస్టుచేస్తే ఐటీ చట్టంబి.ఎన్.ఎస్ మరియు బి.ఎన్.ఎస్ సెక్షన్ 196 కింద శిక్ష విధిస్తారు. 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశముంటుంది.. అడ్మిన్ మాత్రమే మెసేజ్ చేసేలా గ్రూప్ ను లాక్ చేస్తే మరీ మంచిది.. షేర్ చేయకూడని అంశాలు విద్వేషాలు రెచ్చగొట్టేవి తప్పుడు సమాచారం తెలియని సమాచారం వర్గపోరుకు దారి తీసేవి మార్ఫింగ్ చేసిన ఫోటోలు తప్పుదారి పట్టించే సమాచారం తప్పుడు సమాచారం వ్యాప్తి చేసేవారిపై పోలీసులు 24 7 నిఘా పెట్టారు.. జాగ్రత్త..లి

## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి



**కొల్చారం( ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 30:** విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెల మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో కొల్చారంలో జరిగింది .బాధితుడు ఎండుగుల దుర్గయ్య తనకున్న రెండు గేదెలను మేత కోసం గ్రామ శివారులోని పెరుమాండ్లకుంట వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ గేదెలు మేత మేస్తూ ఉండగా ఎల్ టి లైన్ తెగిపడడంతో గమనించకుండా వెళ్లిన గేదెలు విద్యుత్ షాక్ తో మృత్యువాత పడ్డాయి. ఇది గమనించిన దుర్గయ్య వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసి సంఘటన స్థానానికి చేరుకున్నారు. విద్యుత్ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. లక్ష రూపాయల విలువైన గేదెలు ప్రమాదంలో మరణించాయని నష్టపరిహారం ప్రభుత్వం తరఫునుంచి అందించాలని బాధితుడు దుర్గయ్య కోరారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీసీ బిడ్డ కృష్ణమూర్తి, కొత్తగడి అమర్నాథ్.

**జెడ్పిటిసి. ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకోవడమే బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యం.**
**ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి, కొత్తగడి అమర్నాథ్, మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్కాపూర్ శివారులోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కొండాపూర్ మండలంలోని జెడ్పిటిసి ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకుని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కు కానుకగా కొండాపూర్ మండలంలో గులాబీ జెండాను రెపరెపలాడించేలా చేయాలని కార్యకర్తలను ఉత్తేజపరిచారు ప్రభుత్వం రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు యూరియా కొరత లేకుండా ఆటో డ్రైవర్ కి డబ్బులు ఇచ్చి పంపిస్తే రైతుల వద్దకు యూరియాను తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కిందన్నారు మళ్ళీ అలాంటి రోజులు రావాలంటే గులాబీ జెండా మండలం మండలంపై ఎగురవేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ముఖిం,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జడ్పిటిసి సభ్యులు పద్మావతి పాండురంగం, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎండి రుక్మొద్దీన్, మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాందాస్, శ్యామ్ రావు, మాజీ సర్పంచులు ప్రకాశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, జైరాం, ప్రభు దాస్,ప్రేమనందం, శేఖర్,నాయకులు రవీందర్ నరేందర్, లింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆశీస్సులతో అందోలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**అందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**
**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా**
**జోగిపేటలో మాజీ ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు**



**అందోలు, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జోగిపేట్ లోని పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన భవానీ మంటపంలో కొలువైన అమ్మవారిని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మంగళవారం దర్శించుకున్నారు. మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డితో కలిసి దుర్గా మాత ను దర్శించుకున్న సందర్భంగా అమ్మ వారి ఆశీస్సులతో అందోలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జగత్ జననీ అయిన అమ్మను కోరుకున్నట్లు క్రాంతి తెలిపారు. జోగిపేట పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద స్నేహా, సిరి, మాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భవానీ మాత మంటపంలో ఈ రోజు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి విచ్చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపిపి బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మి కాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, శంకరయ్య, జి. శ్రీనివాస్, కరుణాకర్, సటికే రాజు, దాసరి దుర్గేశ్, మోగులయ్య దిలీప్ జైన్, రమణ, నిరుడి లక్ష్మణ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి తన అనుచరులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పులుగు గోపాల్ వీరికి సన్మానం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ భవానీ మాత దుర్గా దేవి చల్లని కృపా కటాక్షాలు అందోల్ నియోజక వర్గ ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్న స్నేహ,సిరి, మాత యూత్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. కాగా మంగళవారం అమ్మవారు దుర్గ భవానీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా భారీ సంఖ్యలో భక్తులు హాజరు అయ్యి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా నారాయణఖేడ్ పరిధిలో చెరువులు కుంటల వద్ద భారీ గజ ఈతగాళ్లతోబందోబస్తు



**కల్హే ర్ 30.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని . నారాయణఖేడ్, నియోజకవర్గ పరిధిలోని. కల్హే ర్ సిర్గాపూర్ నిజాంపేట్ కంగ్టి. మానసపల్లి బీబీపేట్. మంగల్పేట్, చాంద్ ఖాన్ పల్లి లోని బతుకమ్మ కుంటల వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను పూర్తిచేసిన మున్సిపల్ సిబ్బంది. ఏర్పాట్లకు సంబంధించి అన్ని పనులను దగ్గరుండి వహించడం జరిగింది. ప్రతి ప్రతి చెరువు కట్టపై గజ ఈత కాళ్ల పర్యవేక్షణ పోలీసుల బందోబస్తు వాలంటీర్ల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను మహిళలు ఎలాంటి ఆటంకం కలుగకుండా నిర్వహించడానికి అన్ని రకంగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది అలాగే చీకటి అయినచో మంచి వెలుతురు కొరకు ఫ్లైట్లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ మరియు తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారు ఈ పనులను పర్యవేక్షించారు.

## స్థానిక సంస్థలఎన్నికలలో సిపిఎం ఎర్రజెండా పోటి.

**సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ మానిక్.**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల సిపిఎం పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాణిక్ మాట్లాడుతూ స్థానిక సమస్యల ఎన్నికలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుంది నిరంతరము పోరాటాలలో ముందు బాగాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రజల పక్షాన నిలబడుతుంది సిపిఎం పార్టీ ప్రజల వైపున నిరంతరము సమరశీల పోరాటాలను నిర్వహిస్తుంది కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కై నిరంతరం పోరాటాలు చేసి కొన్న విజయాలు సాధించి ప్రజలలో ఎక్కడ కష్టం వచ్చినా అక్కడ మేమున్నామంటూ ఎర్ర జెండా ముందు బాగా నిలబడి ధైర్యం ఇస్తుంది. ఎర్రజెండా స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు భారీ ఎత్తున ఎర్ర జెండాను ఆదరించి సహకరించాలని అన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి,మండల కమిటీ సభ్యులు బాబురావు, అప్పారావు, శాఖ కార్యదర్శులు ఆంజనేయులు రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాతలు దండు రుక్కమ్మ-చెంద్రయ్య ల కుమారులు దత్తు, కృష్ణ

**-యువకుల సేవాగుణాన్ని అభినందించిన గ్రామస్తులు**



**అందోలు, సెప్టెంబర్30, (ప్రజాజ్యోతి):** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కన్సాన్ పల్లి దుర్గామాత ఆలయం వద్ద గ్రామానికి చెందిన దండు రుక్కమ్మ చంద్రయ్యల కుమారులు దండు దత్తు (ఏఆర్ కానిస్టేబుల్), కృష్ణ (ఏఆర్ కానిస్టేబుల్) లు మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దండు రుక్కమ్మ-చెంద్రయ్య ల కుటుంబ సభ్యులు మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో వారు కోరుకున్న కోరిక అమ్మ ఆశీస్సులతో నెరవేరిందని, ఆ శుభ సందర్భంగా అమ్మ వారి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆలయం వద్ద దండు రుక్కమ్మ-చెంద్రయ్య ల కుమారులు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు వీరి సేవా గుణాన్ని అభినందించారు. అన్నదానం సందర్భంగా దుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యులు పూజారి ఆనంద్ శర్మ చేతులు మీదుగా దత్తు, కృష్ణ లను శాలువాతో సత్కరించారు. అనంతరం పూజారి వీరి చొరవను మెచ్చుకుంటూ యువకులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం, సేవా గుణం కలిగి ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతన కలిగి, ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరిపై అమ్మ ఆశీస్సులు మెండుగా ఉంటాయని అన్నారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరపడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల దుర్గామాత ఆలయం వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అంగరంగ వైభవంగా పెద్ద శంకరంపేటలో సద్దుల బతుకమ్మ పండుగ.

రంగురంగు పువ్వులతో అందంగా
అలంకరణ తో సద్దుల బతుకమ్మ.....
తెలంగాణ సంస్కృతికి ఆనవాలు బతకమ్మ..
ఆనంద ఉత్సవాలలో మహిళలు బతకమ్మ ఆటపాటలు...





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి న్యూస్‌బీ** పెద్ద శంకరంపేట్ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి.. బతుకమ్మను రకరకాల పువ్వులతో గుణకపువ్వు తంగర పువ్వు బెల్లం పువ్వు బంతిపూలు చామంతి రకరకాల పువ్వులతో అందంగా అలంకరించి గునుక పువ్వుకు రకరకాల రంగులు వేసి బతుకమ్మను గుమ్మడి ఆకులు పరచి అనేక రకాల పూలతో అందంగా అలంకరించారు. పసుపుతో అందంగా గౌరమ్మను తయారుచేసి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం బతకమ్మను తీసుకొచ్చి మహిళలు డీజీ పాటలతో బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సవాలతో గడిపారు. 9 రోజులు ఘనంగా నిర్వహించిన బతకమ్మ పండుగ 9వ రోజు సద్దుల బతుకమ్మ ఆఖరి బతుకమ్మ ప్రత్యేకంగా ఉంటుంది. పెద్ద శంకరంపేటలో గడికోట రామాలయం మందిర్ కొండల రాయుడు గుడి వద్ద టెంపుల్ ప్రియాంక కాలనీ పటేల్ నగర్ కాలనీ దుర్గామాత గూడెపు గల్లి వద్ద బతకమ్మను పెట్టి మహిళలు చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా ఆడుతూ పాడుతూ డీజే పాటలతో బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం పెద్ద శంకరంపేట్ బతుకమ్మ చెరువు తిరుమలాపురం చెరువు లో బతుకమ్మను పోయిరా బతుకమ్మ అంటూ నిమజ్జనం చేశారు. అనంతరం తెచ్చుకున్న సద్దుల బతుకమ్మ ప్రసాదాలను మహిళలు ఆడపడుచులు ఒకరికొకరు నైవేద్యం సమర్పించుకొని వాసు బొట్లు తీసుకొని ఆనందంగా గడిపారు.. అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు..

# ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ పార్టీ ప్రతినిధులు వీజజ కచ్చితంగా పాటించాలి







- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**సంగారెడ్డి , సెప్టెంబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రెండవ స్థానిక సంస్థల ఎన్నికల 2025, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నిన్నటి నుండి కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు . రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా ఆర్డర్ నిబంధనలు 100 పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , అన్నారు. జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , 2 విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, జిల్లా వెనుకబడినతరగతులసంక్షేమశాఖ అది అధికారి జగదీష్ , కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. తులసి రెడ్డి . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. దేవిడ్ ,సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకు చుక్క ముక్క తో పాటు సంబరాలు జరగనున్నాయా?

బుధవారం అర్ధరాత్రి మేకర్ గొర్రెల మాంసం కొయ్యను ఉన్నారా

బుధవారం రాత్రి సమయంలో పోలీసులు కాస్తే నిర్వహించనున్నారా గాందేయ్య మార్గం ఉంటుందా లేదా అన్న సందేహాలు పలువురులో వినిపిస్తున్నాయి?



**మనోహరాబాద్, సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాలలో గురువారం దసరా పండగ సందర్భంగా బుధవారం అర్ధరాత్రి మేకలను గొర్రెలను కోసి పండుగ జరుపుకొని ఉన్నారా అన్న సందేశాలు పలువురు ఆరోపిస్తున్నారు. గురువారం దసరా గాంధీ జయంతి కావటంతో ప్రజలకు ఇబ్బందులు అవకాశాలమైన ఉన్నాయని దసరా పండుగ సందర్భంగా పెద్దలకు నైవేద్యం ఎలా పెట్టాలన్న సందేశాలు అనుకుంటున్నారు. ఈ విషయంపై బుధవారం రాత్రి నుండి పోలీసులు కత్తి నిర్వహించి గాంధీ మార్గాన్ని నిర్వహిస్తారా లేక ప్రజలు దసరా మాంస పదార్థాలు కొనసాగిస్తారా అనంత అంశాలు పలువురు. నడిపిస్తున్నారు బెల్ట్ షాపులోకి అనుమతి లేకుండా ఎక్సైజ్ అధికారులు తన వంతు హిస్టరీ మామూళ్లతో బెల్ట్ షాపులతోపాటు కళ్ళు దుకాణాలకు ముగ్గు చూపుతో ఎక్సైజ్ అధికారులు నెలకు ఒక్క కళ్ళు దుకాణం వద్ద 3000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ చేతిలో సాక్షాలు బ్యాగ్ ఉన్నాయని ఎక్సైజ్ అధికారులు గమనించగలరని మన ఊరు కోరుతున్నారు. కాంతయ్య మార్గము పండుగ ముఖ్యమం అన్న విషయం ప్రజల్లో ప్రశంసనీయం అవుతుంది. ఇలాగ జరుగుతే సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే కాందేమార్గానికి ఎదురులో ఉండి ఉద్యోగం చేస్తూ గాంధేయ మార్గాన్ని కంచపరిచినట్లయితే ఆపుతున్నారు. అధికారులు అడ్డు అదుపు చేసి ఏమైనా అదుపు చేయగలుగుతారా లేక గాందేయ మార్గాన్ని కించపరిచే విధంగా గ్రామంలో మాంస పదార్థాలు జరుగుతాయని పలువురు అనుకుంటున్నారు గ్రామాలలో.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

నగదు, వెండి అపహరణ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** తాళం వేసి ఉన్న ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మంగళవారం ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని చిప్పలుతుర్తి గ్రామానికి చెందిన పెద్ద సురేష్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ నర్సాపూర్ పట్టణ కేంద్రంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. కాగా ఈనెల 29న బతుకమ్మ పండుగ సందర్భంగా తన స్వగ్రామమైన చిప్పల్తుర్తికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడి నగదు, వెండి అపహరించారు. సుమారు వాటి విలువ 61 వేలుగా ఉంటుందని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై రంజిత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.